


# జానపద నవలా సమ్రాట్
# దాసరి సుబ్రహ్మణ్యం
# కథలు




**Dasari Subrahmanyam works - Publication**

## Appeal

Dear Friends :

I am in the process of collecting all stories of Sri Dasari Subrahmanyam garu - to the extent possible - with an optimistic view of getting them printed in a book form with the financial assistance of like minded friends. So far collected 39 stories.

Apart from the Anthology of Short Stories, it is now contemplated to publish *'Agnimaala'* (Jaanapada Navala) serialized in Yuva - Telugu Monthly during Jan - Nov, 1975 and his 13th Janapada Navala *'Mrutyuloya'* published in Bommarillu (Sept, 1971 - Nov, 1974), in Color, also, depending upon availability of adequate Funds.

It is proposed to release the book(s) on 27th January, 2011 (first anniversary of Sri Dasari) at Hyderabad.

*The Project, with very high budget, is so designed to involve all the admirer's of Sri Dasari garu.*

Those who are interested may contribute a minimum of Rs.1000/- but not exceeding Rs.9999/- each enabling others to participate in the Project. Cheques/DD's to be made in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD' and sent *(by 15th January, 2011)* to :

VAHINI BOOK TRUST
1-9-286/2/P ; VIDYANAGAR
HYDERABAD - 500 044

You may please inform the Project details to like minded people also.

with best wishes

# ఆహ్వానం

## దాసరి సుబ్రహ్మణ్యం

ప్రధమ వర్ధంతి సందర్భంగా

అభిమానుల అభిభాషణలు

మరియు

జానపద నవలా సమ్రాట్

## దాసరి సుబ్రహ్మణ్యం

**రచనల ఆవిష్కరణ**

'దాసరి సుబ్రహ్మణ్యం కథలు' *(39 సాంఘిక కథలు)*

'అగ్నిమాల' *('యువ' మాసపత్రిక సీరియల్ నవల)*

'మృత్యులోయ' *('బొమ్మరిల్లు' సీరియల్ నవల)*

తేది : 27-01-2011 (గురువారం) : సా. 6-30 గం.లకు

వేదిక : సమావేశ మందిరం, సిటి సెంట్రల్ లైబ్రరి, అశోక్‌నగర్, హైదరాబాదు

**అందరూ ఆహ్వానితులే!**

సంపుటి : 10
సంచిక : 10
జనవరి : 2011

రచన ఇంటింటిపత్రిక

218

పేజీలు : 100
వెల :
` 25/-

ముఖచిత్రం : **మాడపాటి హనుమంతరావుగారు** ముఖచిత్రం : చంద్ర

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర) ; హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : ఈయన సామాన్యుడు కాదు!
- దాసరి వెంకట రమణ 77

## కథలు

కథాపీఠం కథ : శుభవార్త
- బి.వి. రమణరావు 29
పొగరు పురుగు
- డా. ఎ. సుబ్బారావు 48
రామాయణంలో కుంతి (సంక్రాంతి పెద్ద కథల పోటీలో బహుమతి పొందిన కథ)
- భాగవతుల రామారావు 52
కథాగతం : నవనాగరికత
- మాడపాటి హనుమంతరావు 65
ఒంటరి - లక్ష్మీరాఘవ్ 73

## శీర్షికలు

దాసరి సుబ్రహ్మణ్యం రచనల వివరాలు 6
పజిలింగ్ పజిల్ - 218
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 38

## సీరియల్ రచనలు

కుజుడి కోసం
- డా. చిత్తర్వు మధు 12
మన ప్రాచీన సాహిత్యం - చరిత్ర
- కవనశర్మ & సత్యశారద 22
అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ....
- వాసిరెడ్డి నారాయణరావు 84
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91
అమెరి 'కాకమ్మ' కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## విశేష రచన

గిన్నీస్ రికార్డు కర్తమైన
దాసరి సుబ్రహ్మణ్యం జీవనసరళి
- కె. రాజశేఖర రాజు

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో .....

ఉప్పునూతుల నరసింహారెడ్డి పెద్దకథ

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

*'**ఈ**సారి కథల పోటీకి అనూహ్య స్పందన లభించింది. మొత్తం 9,786 కథలు అందాయి. నాలుగైదు వడపోతల తర్వాత 76 కథలు పోటీకి నిలబడగా వాటిని జడ్జీలకు పంపడం జరిగింది. చివరికి* మేము ఆసించిన *ఉత్తమ* స్థాయిలో కథలు రాలేదు. ఆ కారణంగా *బహుమతి మొత్తాలను తగ్గించి ఇస్తున్నాము'* – ఇలాంటి ప్రకటనలు ఇదివరలో చాలా సందర్భాలలో మనం చూసి ఉన్నాము. నిర్వాహకులు అనుకున్న స్థాయిలో కథలు రానప్పుడు ఆ పోటీని పూర్తిగా రద్దుచేయడం అర్థవం తం. ఆ 'అనుకున్న ఉత్తమ స్థాయి' ఎలాంటిదో ఎవరూ ఎప్పుడూ చెప్పలేక పోయారు – చెప్పడం సాధ్యం కాదు కూడానూ!

మావరకూ అందిన కథల్లో మా స్థాయిలో వడపోతలుండవు. అన్ని కథలనూ న్యాయనిర్ణేతలు కూలంకషంగా చదివి ఓ నిర్ణయానికి రావాల్సిందే! వారికీ, మకూ సంతృప్తి కలిగితేనే బహుమతులు ఇస్తూ వస్తున్నాము. ఈ విషయం ప్రత్యేకించి చెప్పడానికి కారణం – గత సంచికలో 'సత్యాజీ'గారు మాకు ఎంపిక సంతృప్తి నివ్వలేదే మోనన్న శంక వెలిబుచ్చడం. అలాంటి సందర్భమే గనుక తటస్థ పడిన నాడు పోటీనే రద్దు చేస్తాం కానీ రాజీ ధోరణి అవలంబించం!

మేము నిర్వహించిన 'సంక్రాతి పెద్దకథల పోటీ'కి అందిన కథల సంఖ్య కేవలం 32 మాత్రమే! ఇద్దరు బహుమతి పొందకపోతే సాధారణ ప్రచురణకు అంగీకరించమన్న కారణంగా వాటిని పరిగణనలోనికి తీసుకోలేదు. అలాంటివారు అసలు పోటీకి పంపనే కూడదు – పోస్టేజి అన్నా ఆదా అవుతుందిగదా!

న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని గౌరవిస్తూ ఆరు కథలకు సమాన బహుమతులు ఇవ్వ నిర్ణయించడమైనది.

బహుమతి పొందిన కథలు – కథకులు :

**రామాయణంలో కుంతి**
*– భాగవతుల రామారావు (చిత్తరంజన్)*
**ముని** *– ఉప్పునూతుల నరసింహారెడ్డి (హైదరాబాద్)*
**సుపారి** *– ఎల్కట్రాన్ (హనుమకొండ)*
**స్నేహబాంధవి** *– ఆర్. శ్రీనివాస్ (బెంగుళూరు)*
**పెరుగు** *– కేసరి (విశాఖపట్నం)*
**నిష్కామ కర్మ** *– జంధ్యాల మాలతి (రాయగడ)*

*బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

ప్రచురణకు అంగీకరించిన కథల గురించి ఆయా కథకులకు నేరుగా తెలియపర్చగలం.

ఈ పెద్దకథల పోటీలో పాల్గొని విజయవంతం చేసిన కథకులందరికీ కృతజ్ఞతలు!

ప్రచురణకు అంగీకరించని కథలను – తిరుగు పోస్టేజి జతచేసిన వారికి మాత్రం – త్రిప్పిపంపడం జరిగింది. మిగిలిన వారు వారి కథలు తిరిగి పొందదల్చుకుంటే రు.60/– మనియార్డరు ద్వారా జనవరి నెలాఖరులోగా పంపాలి. ఎప్పుడూలేని విధంగా ఈ వెసులుబాటు కల్పించడానికి కారణం – పెద్దకథలు మరలా తిరిగి రాసుకోవడం కష్టం కాబట్టి మాత్రమేనని మనవి!

'కౌముది–రచన' సంయుక్త ఆధ్వర్యంలో మరో కథల పోటీ! వివరాలు 11వ పేజీలో!

ఈ సంచికలోని మాడపాటి హనుమంతరావుగారి అపురూపమైన కథ కథాప్రియులను అలరిస్తుందనుకుంటున్నాము.

అసలు సిసలు జాను తెలంగాణా మాండలిక కథను మార్చి సంచికలో అందించబోతున్నాము.

దాసరి సుబ్రహ్మణ్యంగారి రచనల వివరాలను, వారి గురించి కొంగ్రొత్త విశేషాలతో కూడిన దాసరి వెంకట రమణ, కె. రాజశేఖర రాజుగారల వ్యాసాలను ఈ సంచికలో అందిస్తున్నాము.

'దాసు'గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన రాసిన 39 కథల సంపుటి; అసలు పేరుతో రాసిన 'అగ్నిమాల' సీరియల్ నవలతో పాటుగా అజ్ఞాతంగా రాసిన 'మృత్యులోయ' సీరియల్ నవలను కూడా పుస్తకరూపంలో ఈ నెల 27న విడుదల చేస్తున్నాము.

'దాసు'గారి రచనల నేపథ్యంలో వాసిరెడ్డి నారాయణరావుగారి సీరియల్; డా. చిత్తర్వు మధుగారి నాలుగోసహస్రాబ్ది సీరియల్ ఈ సంచికలోనే ప్రారంభం అవుతున్నాయి. ఇవి రచనాభిమానులను ఆలోచింపజేసి అలరించగలవని అనుకుంటున్నాము.

*నూతన ఆంగ్ల సంవత్సర*
*తెలుగు సంక్రాంతి*
*శుభాకాంక్షలతో.....*

**218**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# జానపద నవలా సమ్రాట్
# దాసరి సుబ్రహ్మణ్యం
# రచనలు

## జానపద సీరియల్ నవలలు

| | |
|---|---|
| చందమామ | తోకచుక్క (1954 - 55) |
| | మకరదేవత (1955 - 56) |
| | ముగ్గురు మాంత్రికులు (1957 - 58) |
| | కంచుకోట (1958 - 59) |
| | జ్వాలాద్వీపం (1960 - 61) |
| | రాకాసిలోయ (1961 - 64) |
| | పాతాళదుర్గం (1966 - 67) |
| | శిథిలాలయం (1968 - 70) |
| | రాతిరథం (1970 - 72) |
| | యక్షపర్వతం (1972 - 74) |
| | మాయాసరోవరం (1976 - 78) |
| | భల్లూక మాంత్రికుడు (1978 - 80) |
| బొమ్మరిల్లు | మృత్యులోయ (1971 - 74) |
| | శిథిల నగరం (1974 - 75) |
| | మంత్రాలదీవి (1976 - 80) |
| | సర్పకన్య (1980) |
| యువ (అసలు పేరుతో) | అగ్నిమాల (1975) |
| స్నేహబాల | మయాగంధర్వుడు (1977) |
| ప్రమోద | కపాలదుర్గం (1978) |
| మిలియన్ జోక్స్ | మాయాద్వీపం (1980) |

## సాంఘిక సీరియల్ నవల
## అసలు పేరుతో ప్రచురింపబడిన తొలి రచన
## 'సినీతార దుర్మరణం'

*(ఆంధ్రప్రభ :: 1952-53)*

## సాంఘిక కథలు

అసలు పేరుతోనూ, గుప్తనామాలతోనూ 1940–84 మధ్య కాలంలో రాసిన 39 కథలు లభ్యం. ఇంకా దొరకాల్సినవి చాలా ఉన్నాయి.

## అపరాధ పరిశోధక నవలలు

'దాసు' పేరుతో :: *పులిగోరు* (1957) : *హంతక త్రయం* (1958) : *చేజిక్కిన శత్రువు* (1958)
: *భూతాల రాయుడు* (1959) : *కాంతం–కనకం* : *నడిచిపోయిన శవం*
*మరపురాని మగువ* : *సుడిగుండం* : *సాలెగూడు* : *దయ్యాల దిబ్బ* : *మాయమైన మనిషి*

'డి. భవానీప్రసాద్' పేరుతో :: *కత్తి పట్టిన కపాలం (1957)* : *దయ్యం చేతి కత్తి* (1959)
*బొమ్మ తెచ్చిన భాగ్యం* (1959) : *నకలు హంతకుడు* (1960)

'సుజాత' పేరుతో :: *అజ్ఞాత శత్రువు (1956)* : *అంతుతెలియని హత్య (1957)*

## 'చందమామ'లో పిల్లల కథలు

| | |
|---|---|
| 'డి. సుబ్రహ్మణ్యం–తెనాలి' పేరుతో | మూడు ప్రశ్నలు (ఏప్రిల్ –1952) |
| 'డి. సుబ్రహ్మణ్యం–రేపల్లె' పేరుతో | పండితుని పిలక (డిసెంబర్ – 1952) |
| 'డి. భవానీప్రసాద్' పేరుతో | నలుగురు మిత్రులు (జూన్ – 1965) |
| 'డి. సుబ్రహ్మణ్యం' పేరుతో | సూర్యకమలం (నవంబర్ – 1967) |

## జంతువుల పాత్రలతో కథల సీరియల్స్

చందమామ :: *టి శంభుదాసు పేరుతో*

'*నక్క సవారీ*' నుండి '*రాజప్రతినిధులు*' (ఫిబ్రవరి, 1957 నుండి ఏప్రిల్,1958)

బొమ్మరిల్లు :: కుందేలల్లుడి *కథలు* (1972) :

ఉడుతలు పాత్రలుగా గల '*ఖరబ శరభ కథలు*' (1974)

ప్రమోద :: కోతి, ఉడత పాత్రలుగా

'*అదురూ బెదురూ కథలు*' (1978)

జాబిల్లి :: ఎలకలు పాత్రలుగా

'*రుద్రాబద్రుల కథలు*' 1982)

మిలియన్ జోక్స్ :: రెండు కుందేళ్ళు పాత్రలుగా

'*కేతక చేతకుల కథలు*'

*ఇలాంటి జంతువుల కథలు వివిధ పిల్లల పత్రికల్లో దాదాపు రెండు వందల వరకూ దాసరి సుబ్రహ్మణ్యం(దాసు)గారు రాసి వుండవచ్చన్నది ఒక అంచనా. జాబితా తయారీలో ఉంది.*

Apoorva Chitra అపూర్వచిత్ర (సినీ నిర్మాణ సంస్థ) సహకారంతో

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

'కౌముది' (www.koumudi.net) వెబ్ మాసపత్రిక
మరియు
'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

రచన ఇంటింటిపత్రిక

# కథల పోటీ - 2011

**బహుమతులు :** *పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500/-*

***అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000/-***

## రచయిత/త్రులకి సూచనలు

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకీ పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2011 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలోను, రచన మాసపత్రికలోను ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేదీ: ఫిబ్రవరి 28, 2011**
**ఫలితాల ప్రకటన: మే 1, 2011**

మీ రచనలు పంపించాల్సిన చిరునామా : రచన మాసపత్రిక
1-9-286/2/P విద్యానగర్, హైదరాబాదు 500 044
లేదా
**KOUMUDI, 4251 Escudo Ct, DUBLIN, CA-94568,USA**
**Email: editor@koumudi.net**

సూచన : ఇ-మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.

**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**



కొత్త సీరియల్ ప్రారంభం!

# కుజుడికోసం

## (నాలుగో సహస్రాబ్ది కథ)

డా॥ చిత్తర్వు మధు

## 3264 ఎ.డి.

**జీవితకాలపు స్వప్నం!**

*అరుణ గ్రహం....*

అర్ధరాత్రి ఆకాశంలో రుధిరకాంతులతో ధగధగా మెరిసిపోయే అంగారక గ్రహం భూమికి సుమారు మూడు కోట్ల మైళ్ళ దూరంలో వుండి సూర్యుడి నుంచి పన్నెండు కోట్ల మైళ్ళ దూరంలో దాని చుట్టూ తిరుగుతూ వుంటుంది.

నాకు ఆ గ్రహం అంటే ఇష్టం! ఆరాధన! ఆకర్షణ! మా యూనివర్సిటీ, పరిశోధన శాలలో ఉన్న టెలిస్కోప్‌ల్లో నుంచి ఎక్కువగా కుజుడి కోసమే వెదికే వాడిని. అది ఏదో వర్ణించలేని ఆకర్షణ! నా చిన్నతనం నుంచి, విద్యార్థిదశ నుంచి – చివరికి మధ్య ఆసియాలోని ఈ 'ఇండికా సెంట్రల్' విశ్వవిద్యాలయంలో బయోమెడికల్ ఇంజనీర్‌గా పరిశోధనలలో ఉద్యోగం చేస్తున్నప్పటి వరకూ అంగారకుడంటే ఆకర్షణ. ఏదో తెలియని శక్తి అ అరుణ కిరణాలతో నన్ను పిలుస్తున్నట్లు, రమ్మని ఆహ్వానిస్తు నట్లూ... బలమైన అయస్కాంతశక్తి మెదడు మీద పనిచేసి నన్ను రమ్మని బలవంత పెడ్తున్నట్లూ అనిపించేది.

ఎప్పుడు కుజునిలోని పెద్ద పెద్ద ఎర్రని క్రేటర్స్‌నీ, పర్వతాలనీ మా టెలిస్కోపులలో చూసినా, నాకు మళ్ళీ మళ్ళీ కలలు వచ్చేవి. ఏదో ఒకరోజు కుజుని నుంచి నా కోసం ఎవరో వస్తారు లేదా నేనే కుజుడి కోసం వెళ్తాను. ఇది నా అంతరాత్మలో బలమైన నమ్మకంగా ఏర్పడి పోయింది. ఒకరోజు స్పేస్‌సూట్ ధరించి, టికెట్, వీసా తీసుకుని కుజుడికి ప్రయాణం చేస్తాను అని గట్టి నమ్మకం, వాంఛ... ఆశ.... ఏర్పడి పోయింది నా మనసులో. అక్కడ వున్న మానవులూ, మానవులవలె వుండే హ్యూమనాయిడ్స్ స్థిరపడివున్న కాలనీలు చూడాలి... అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలి...

కాని ఈ సహస్రాబ్దిలో కూడా గ్రహాంతర ప్రయాణం, గెలాక్సీల ప్రయాణం సాధ్యమేకాని అది చాలా ఖర్చుతో కూడిన పని.

మీరు ఒకవేళ నా కథని మూడో సహస్రాబ్ది 21వ శతాబ్దంలో చదువుతున్నారేమో అనుకుంటూ ఆశ్చర్యపడకండి! భూమి అప్పటి భూమి కాదు. విశ్వం అప్పటి విశ్వం కాదు. విజ్ఞాన శాస్త్రం ఎంతో పురోగమించింది. భూమిలో రెండుసార్లు అణుయుద్ధాలు, రెండుసార్లు ప్రకృతి వైపరీత్యాలు జరిగి చాలాభాగం నాశనం అయింది!.

అయితే మధ్య ఏసియా, ఆమెరికా, యూరప్ లాంటి ప్రాంతాల్లో అద్భుత పురోగతి చెందిన విద్యాలయాలు, మానవ ఆవాసాలు వున్నాయి. అలాగే ఎన్నో ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఇంకా బీద ప్రజలు నివాసం ఏర్పరచుకుని నివసిస్తూనే వున్నారు.

గ్రహాంతర యాత్రలు చేయడానికి అంతరిక్ష నౌకలు, సుదూర గెలాక్సీల ప్రయాణానికి కాలవేగంతో ప్రయాణించే 'టేకియన్' సిస్టమ్స్‌తో కూడిన అద్భుత ప్రయాణ సాధనాలు ప్రస్తుతం వున్నాయి.

భూమి నుంచి చాలా దేశాల ధనవంతులు ఇతర గ్రహాల్లోకి వలసపోయి కాలనీలు ఏర్పరచుకుని నివసిస్తున్నారు. సౌరకుటుంబంలో, ఇంకా గెలాక్సీలో అక్కడక్కడ గ్రహాల్లో వివిధరకాల

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కథాపీఠం

# శుభవార్త

## బి.వి. రమణారావు

> స్వార్థపరుడికి చీకటికీ చీకటికీ మధ్య వెన్నెల.
> పరోపకారికి వెన్నెలకూ వెన్నెలకూ మధ్య చీకటి.
> – వసుంధర

యేభయ్యేళ్ళ క్రితం మాట. అప్పుడు నేను సెకండ్‌ఫారం చదువుతుండగా మా అమ్మ పోయింది. చుట్టుపక్కలవాళ్ళు కూడా చాలా పుణ్యాత్మురాలని కంటతడిపెట్టేరు. మా నాన్న తెలుగు పండితుడు, సంస్కృతం కూడా చదువుకున్నాడు. స్కూల్లో టీచరుగా ఉద్యోగం చేస్తూ, సభల్లోనూ, రేడియోల్లోనూ ఆధ్యాత్మిక విషయాపైన ఉపన్యాసాలిస్తూ ఉండేవాడు. నేను ఒక్కర్తినే సంతానం కనక బయట ఉద్యోగం చేస్తూ, ఒద్దన్నా వంట పనిలో కూడా నాకు సాయంచేస్తూ, నన్ను శ్రద్ధగా చదువుకోమని ప్రోత్సహించేవాడు. నేను పద్దెనిమిదోయేట ఇంటర్ ఫైనలియర్‌లో వుండగా మా నాన్న త్రోట్ కాన్సర్‌తో పోయారు.

మా నాన్న పోయేముందు "అమ్మా! వాసంతీ! నేను అన్ని విషయాలు చినాన్న రామంతో మాట్లాడేను. నీపేర బ్యాంక్‌లో ముప్ఫయి వేలుంచేను. అది నీ డిగ్రీ చదువుకీ పెళ్ళికీ సరిపోతుంది. పూవుకు పరిమళంలాగ, నీ అందచందాలకి చదువు కూడా వుంటే ఏ అదృష్టవంతుడో నిన్ను కళ్ళ కద్దుకుని చేసుకుంటాడు. నన్ను గురించి బెంగ పెట్టుకోకు. జనన మరణాలు దైవనిర్ణయాలు. ఈ ఇల్లు, పక్కనున్న వెయ్యి గజాల స్థలం మా యిద్దరి ఉమ్మడి ఆస్తి. నేను బాగా ఆలోచించి ఈ ఆస్తి చిన్నాన్న కిచ్చేసేను. నా వాటా ఖరీదు కింద ముప్ఫయి వేలు ధర కట్టి యిచ్చేడు. దాన్నే నీ పేర బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాను. అదికాక నీకు పెళ్ళయ్యే వరకు వీళ్ళతోటే వుండటానికి కావల్సిన ఏర్పాటు వేరే చేశాను. వాడు నీకు ఏవిధమైన లోటు రానియ్యడు. ఆపైన అంతా భగవంతుడు నిన్ను చూసుకుంటాడు" అన్నాడు నా కన్నీళ్లు తుడుస్తూ.

❖ ❖ ❖

నాకు డిగ్రీ కోర్స్ చదివే ఆర్థిక స్తోమత లేక, కారణాంతరాలవల్ల నర్సింగ్ స్కూల్లో చేరి ట్రెయినింగై గవర్నమెంట్ ఉద్యోగంలో చేరాను. నాలుగేళ్ళు కాకినాడలో వున్నాక, విశాఖపట్నం కె.జి.హెచ్ (కింగ్ జార్జిహాస్పిటల్)లో పెడియాట్రిక్ (చిల్డ్రన్) వార్డ్‌లో ట్రాన్స్‌ఫర్ మీద చేరేను. అక్కడ నాకంటే రెండేళ్ళు సీనియరయిన సుధారాణి, అందరి కంటే నాతో ఎక్కువ చనువుగా వుండేది. మా హాస్పటల్ కెదురుగా వున్న 'హరీస్ ఫాస్ట్ ఫుడ్స్' (హాఫ్)కి తరచు సాయంత్రాలు వెళ్ళేవాళ్ళం. హరికి ముప్ఫయి రెండేళ్ళు, అతని భార్య సుందరికి, ఇరవై ఎనిమిదేళ్ళుంటాయి. చాలా అందమైన అన్యోన్యమైన జంట. వాళ్ళ కొడుకు ఆనంద్‌కి రెండో యేడు. ముద్దుగా బొద్దుగా బాగుంటాడు.

సుధ నన్ను వాళ్ళకి పరిచయం చేసినప్పట్నుంచే, సుధ రాకపోయినా తరచు 'హాఫ్'కి వచ్చేదాన్ని. పగలల్లా వార్డ్‌లో రోగగ్రస్తులైన పిల్లలతో గడపడంవల్ల 'హాఫ్' కొచ్చి ఆనంద్‌ని ఓ గంట ఒళ్ళో కూర్చోపెట్టుకుంటే ప్రాణం హాయిగా ఉండేది. వాడు కూడా నాకు బాగా చనువయ్యాడు. వొద్దు వొద్దన్నా వినకుండా మధ్య మధ్య స్పెషల్ వెరైటీ అంటూ స్వీటో, ఫ్రూట్‌పంచో సుందరి టేబుల్ మీద నా ముందుంచేది. కాస్త ఆనంద్‌కి నైవేద్యం పెట్టి మిగిలింది నేను ఆరగించేదాన్ని.

❖ ❖ ❖

సుందరి తరచు తలనొప్పి మాత్రలు తన చేత తెప్పించుకుని వేసుకుంటుందనీ, ఈ విషయం హరికి చెప్పొద్దంటుందని అక్కడ పనిచేసే కుర్రాడు కిట్టూ నాకు చెప్పాడు. ఓసారి రెండు మాత్రలు వేసుకోవడం చూసి, ఎందుకొస్తుందంత తలనొప్పి అని అడిగాను. కెజిహెచ్‌కి ఎదురుగా కొల్లూరు మేన్షన్స్ అని మల్గీలున్నాయి. వెనక రెసిడెన్స్ ముందు షాపు పెట్టుకోవడానికి అనుకూలంగా ఉంటాయి. 'హాఫ్' కూడా ఒక మల్గీలా వుంది. దాన్ని కొనెయ్యాలని పట్టుదలగా రాత్రింబగళ్ళు హరితోపాటు నాలుగేళ్ళుగా తనూ కష్టపడి పనిచెయ్యడం వల్లా, అది కొనడం సాధ్యమా అన్న సందేహం వల్ల వచ్చే ఆలోచనలతో తలనొప్పి వస్తుందని సుందరి చెప్పింది. నాకు నమ్మబుద్ధి అవ్వలేదు.

సుందరి మనోవ్యధకి కారణం చూచాయగా తెలుసునని చెప్పింది సుధ.

"హరి పేరు హరిహరన్, కేరళ నాయర్. సుందరి పేరు త్రిపురసుందరి అయ్యం గార్లమ్మాయి. సుందరి తండ్రి ఇంట్లో కారుషెడ్ అద్దెకు తీసుకుని అందులో కాఫీబార్ నడిపేవాడట హరి. నాలుగేళ్ళు అందరూ హరి వ్యాపార దక్షతను ప్రశంసించేరు. ఇంటర్

చదువుతున్న సుందరీ, హరీ ప్రేమలో పడ్డారని తెలియగానే తండ్రి ఆ కారుషెడ్ ఖాళీ చేయించాడు, మళ్ళీ సుందరిని కలుసుకుంటే పోలీస్‌కి రిపోర్ట్ చేసి క్రిమినల్ కేస్ పెడతానని హరిని బెదిరించాడు. నెల్లాళ్ళ తర్వాత, బంధువుల ఇంట్లో పెళ్ళికని, నగలన్నీ ధరించి ముస్తాబై తల్లితో వెళ్ళి అక్కడ మాయమైపోయి ఓ పథకం ప్రకారం హరితో సుందరి లేచిపోయింది. ఆర్నెల్ల అజ్ఞాత వాసం తర్వాత విశాఖపట్నం వచ్చి, ఇక్కడ వ్యాపారం ప్రారంభించాడు. అతని డబ్బుతో బాటు తన బంగారం కూడా అమ్మిన డబ్బు కూడా వుండటంతో ఆ మళ్గీ కొనే ప్రయత్నంలో ఉన్నారు. అయితే సుందరికి హరి ఆత్మవిశ్వాసంలోనూ అనుభవంలోనూ, కార్యదీక్షలోనూ సంపూర్ణ విశ్వాసముంది"

"మరి సుందరికి అంత వర్రీ ఎందుకు?" అడిగేను.

"సుందరికి తల్లిదండ్రులున్నారు, ఇంకా ఇద్దరు చెల్లెళ్ళులున్నారు. తను ఇలా లేచిపోయి రావడంవల్ల వాళ్ళెంత అప్రతిష్ఠపాలయ్యారన్న వర్రీ. హరి మీద ప్రేమ వేడి తగ్గిపోయాక ఇప్పుడు వాళ్ళు జ్ఞాపక మొస్తున్నారు. తమిళనాడులో అదే ఊరో, తండ్రి పేరేమిటో చెప్ప లేదు, నేనడగలేదు" అంది సుధ.

❖ ❖ ❖

నెల్లాళ్ళ తర్వాత, సుందరి తననొప్పి ఎక్కువగా వుందని పడుకుంటే, వెళ్ళి చూశాను. రెండు కణతలలోనూ నరాలు ఉబ్బి వున్నాయి. పొద్దున్నుంచీ అరడజనుసార్లయినా టాబ్లెట్లు మింగి కాఫీ తాగిందని కిట్టూ చెప్పాడు. ఇంక నేను ఊరుకోలేదు. వెంటనే హరికి చెప్పి సుందరిని న్యూరాలజిస్ట్‌కి చూపెట్టేను. ఆయన న్యూరోసర్జన్‌కి రిఫర్ చేశాడు. మర్నాడు సుధని కూడా వెంటబెట్టుకుని సర్జన్‌కి సుందరిని చూపెట్టాము. ఆయన ఎక్స్‌రే తీయించి బ్రెయిన్‌లో ట్యూమర్ ఉందని రెండు రోజుల తరువాత ఆపరేషన్ చేస్తాను అని డేట్‌యిచ్చి, ఆ రోజున మర్నాడు వేసుకోవడానికి టాబ్లెట్లు ప్రిస్క్రిప్షన్ రాసిచ్చేడు. హరికి కూడా చెప్పాము. హరి కూడా తొందరబెట్టినా రేపు మాపు మంచిరోజు అని ఆ టాబ్లెట్లు వేసుకుంటూ తాత్సారం చేసింది.

ఒకరోజున ముక్కుమ్మట, చెవులమ్మట రక్తం వస్తుందని ఆమెని హాస్పటల్లో ఎడ్మిట్ చెయ్యడానికి హరి తీసుకొచ్చి నాకు కిట్టూతో కబురు పంపాడు. ఎడ్మిషన్ ఫార్మాలిటీస్ అన్నీ పూర్తిచేసి, ఆలస్యం చేసినందుకు సర్జన్‌తో చివాట్లు తిని ఆపరేషన్‌కి సిద్ధం చేశాం. థియేటర్‌కి వెళ్ళే ముందు నన్ను దగ్గరకి పిలిచి చెయ్యి పట్టుకుని, "నేను తిరిగిరాను. ఇంక నువ్వే ఆనంద్‌కి తల్లివి" అంది.

ఆ మాటలు విన్న హరీ, సుధ కూడా నిర్ఘాంతపోయారు.

సుందరి ఆపరేషన్ టేబుల్ మీదే మరణించింది.

❖ ❖ ❖

మా నాన్నకి త్రోట్ కాన్సర్ అని తెలిసాక, "నాన్నా! నిజంగా దేవుడున్నాడా?" అని అడిగాను.

"ఎక్కడోలేదమ్మా మనందరిలోనూ ఆత్మస్వరూపుడై వున్నాడు. నువ్వు భగవంతుణ్ణి చూడలేకపోయినా ఆయన మాట వినాలంటే నీ అంతరాత్మ ప్రబోధ విను. తర్వాత ఏం జరిగినా అది దైవ సంకల్పం" అన్నాడు నా కంటి తడి తుడుస్తూ.

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, నేనెన్నో సినీమాలు చూసి, నవలలు, కథలు చదివి బంధువుల సంసారాలు చూసి మనిషి యొక్క భావస్వాతంత్ర్యాన్ని, త్యాగబుద్ధిని చంపేసేది పెళ్ళి అనీ అందుచేత నా జీవితంలో పెళ్ళి మాత్రం చేసుకోను అని నిర్ణయించుకున్నాను. 'Man proposes and God disposes' అంటే ఇదే అనుకుంటా. "ఒక ఆనంద్ భవిష్యత్ కోసం పెళ్ళి చేసుకోవడం స్వార్థం పెళ్ళిచేసుకోకపోతే ఎంతోమంది ఆనంద్‌లు లోకంలో వున్నారు. వాళ్ళకి సేవ చెయ్యి – అది పరమార్థం" అంటుంది అంతరాత్మ. నా మానసిక బలహీనత ఆనంద్ హరిల వైపు చేతులు చాపుతుంది. నిగ్రహించుకోడానికి సుందరి పోయి వారం రోజులయినా హోఫ్‌కి వెళ్ళలేదు. సుధకి ఆ మాటే చెప్పాను. తల్లి కోసం బెంగపెట్టుకుని పాలు తాగక, నిద్రలేక చిక్కిపోయిన ఆనంద్‌ని ఎత్తుకుని, సుధ వెంటరాగా, హరి చిల్డ్రన్ వార్డ్‌లో అడ్మిట్ చెయ్యడానికి వొచ్చేడు. హరి చేతుల్లోంచి చేతులు చాపి నామెడ చుట్టూ చేతులతో కౌగిలించుకుని, నా చేతుల్లోకి వొచ్చేడు ఆనంద్. మూడు రోజులు రాత్రింబగళ్ళు ఆనంద్‌కి పరిచర్య చెయ్యడంతో, వాడు మళ్ళీ బంతిపువ్వులాగ కిలకిల నవ్వుతూ పలకరించడం మొదలెట్టేడు. నాలుగో రోజున వాణ్ణి ఇంటికి తీసుకెళ్ళడానికి వొచ్చిన హరితో రానని మొరాయించేడు.

సాయంత్రం ఆనంద్‌ని డిశ్చార్జ్ చేస్తే సుధతో కలిసి హోఫ్‌కి వెళ్ళేదారిలో సుధ నన్ను ఒక క్షణం ఆపి, "చూడు, మదర్ థెరిస్సా! లోకాన్ని తర్వాత ఉద్ధరిద్దుగాని, ముందు ఈ కుటుంబాన్ని నిలబెట్టు" అంటూ మంత్రోపదేశం చేసింది. కొన్నాళ్ళు సెలవు పెట్టి రాత్రిళ్ళు నర్సెస్ క్వార్టర్స్‌లోనే వుండి, ఉదయం హోఫ్‌కి వెళ్ళి సాయంత్రం ఎనిమిది గంటల వరకూ గడిపేదాన్ని. నాలుగు నెలల తర్వాత దాగుడుమూతలు మానేసి నేను, హరి రిజిస్టర్డ్ మేరేజ్ చేసుకున్నాం. నా ఫ్రెండ్స్ అందరూ మనస్ఫూర్తిగా అభినందించారు.

"పిచ్చిదానా! ఈ పెళ్ళి దైవసంకల్పం కాదా!" అంది సుధ.

మా పెళ్ళయిన మూడేళ్ళ వరకూ ఆర్థికపరమైన ఇబ్బందులుకు లోనయ్యాము. సుందరి హరికి హోఫ్ నడపడంలో కుడిభుజంగా వుండేది. హరి ఇచ్చిన ట్రెయినింగ్‌తో బేకర్, ఫ్రీజర్, స్టోర్, వాటర్ ఫిల్టర్స్, పరిశుభ్రత విషయాలు స్వయంగా శ్రద్ధగా పర్యవేక్షించేది. శాండ్‌విచెస్, టోస్ట్‌లు, కుకీస్, సామోసా కట్‌లెట్ లాంటి స్నాక్స్ తను తయారుచేసేది, కొన్ని హోల్‌సేల్లో కొని తెచ్చేది. రష్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఈయన సామాన్యుడు కాదు!

*2010 జనవరి వరకు దాసరి సుబ్రహ్మణ్యం అనే ఒక మహారచయిత గురించి ఏ కొద్దిమందికో తప్ప ప్రపంచానికి తెలియదు.*

1954 నుండి 'చందమామ'లో వస్తున్న అద్భుత జానపద సీరియల్స్ రెండు మూడు తరాల వారిని మురిపించాయి. వయోభేదం లేకుండా అందరినీ ఆకట్టుకొని మంత్ర నగరి సరిహద్దుల్లోకి కొనిపోయి, అపూర్వ అలౌకిక లోకాల్లో విహరింపజేశాయి. ఆ జానపద సీరియల్స్‌ను చదివి ఆ జ్ఞాపకాలను పదిలంగా దాచుకొనే వారేగానీ విస్మరించిన వారు దాదాపుగా అరుదు. ఆ సీరియల్స్‌లోని బొమ్మలను, కథను, కథాగమనాన్ని, సంఘటనలనూ, చిత్రవిచిత్రమైన పాత్రల పేరన్నూ, మంచి వుత్కంఠ రేపుతూ సీరియల్ని ముగించే విధానమూ – వీటన్నిటినీ ఆస్వాదిస్తూ పాఠకులు ఆనందించారే తప్ప వాటిని ఎవరు రాసారు అనే ఆలోచన జోలికి ఎవరూ వెళ్ళలేదు. అంతగా ఎవరికైనా అనుమానం వస్తే ఆ సీరియల్ క్రింద 'చందమామ' అని వుంటుంది కాబట్టి, 'చందమామ'లో పనిచేసే ఎవరో ఒకరు రాసి వుంటారు అని అనుకునేవారు. సుబ్రహ్మణ్యం గారు కూడా ఎవరితో సంబంధం లేకుండా ఉద్యోగ ధర్మంగా తన పాటికి తాను నిశ్శబ్దంగా రాసు కుంటూ వెళ్ళిపోయారు.




జనవరి,27 2010 తేదిన శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారు మరణించడంతో ఇంటర్నెట్ పుణ్యమా అని ఆ సీరియల్స్ రాసింది ఆయనే అని తెలియడంతో ఒక్కసారిగా అభిమానుల ఉత్సాహం, ఆనందం వెల్లువై పొంగి చెలియలికట్ట దాటింది.

1982 నుండి ఆయనతో పరోక్ష పరిచయం వున్నా నాకు ఆయనతో మాట్లాడాలనీ, 'చందమామ' గురించి అనేక విషయాలను తెలుసుకోవాలనీ తహతహగా వుండేది. రెండుసార్లు చెన్నయ్ వెళ్లినప్పటికీ ఒకసారి మాత్రమే ఆయనను కలవగలిగాను. కాని తనివితీరా మాట్లాడలేకపోయాను. ఆ అవకాశం 2008 ఆగస్ట్‌లో వచ్చింది. ఆ సంవత్సరం నాకు 'చక్రపాణి-కొలసాని అవార్డ్' రావడంతో తేది16-08-2008 తెనాలి వెళ్ళిన నాకు, శ్రీ వెలగా వెంకటప్పయ్యగారి ద్వారా దాసరి సుబ్రహ్మణ్యంగారు 'చందమామ' లో పదవీవిరమణ పొంది 2006 నుండి విజయవాడలోని ఆయన అన్న శ్రీ ఈశ్వరప్రభుగారి కుమార్తె శ్రీమతి గోళ్ల ఝాన్సీగారి వద్ద వున్నారని తెలిసింది.

అంతే! నా తిరుగు ప్రయాణాన్ని వాయిదా వేసుకొని మరుసటి రోజు ఉదయం తెనాలి నుండి బయలుదేరి విజయవాడ బస్సు స్టాండ్లో దిగి సుబ్రహ్మణ్యంగారికి ఫోన్ చేసి ఝాన్సీగారితో మాట్లాడాను (సుబ్రహ్మణ్యంగారికి వినికిడి శక్తి సన్నగిల్లడంతో ఫోన్‌లో మాట్లాడటం దాదాపుగా అసంభవం అని వెంకటప్పయ్యగారు చెప్పారు). ఐదో నంబర్ సిటిబస్సు ఎక్కి, మొగల్రాజ పురం మధు గార్డెన్స్ దగ్గర దిగాను. వాకబు చేస్తూ దాసరి లింగయ్య వీధిలో వున్న వైశ్యా బేంక్ ఎంప్లాయిస్ అపార్ట్ మెంట్స్ చేరుకున్నాను. గ్రౌండ్ ఫ్లోర్‌లోనే జి-7 అపార్ట్మెంట్.

ముందుగా ఫోన్ చేయడం వలన ఆయన ఎదురు చూస్తున్నారు.

నన్ను చూడగానే ఆయన కళ్ళల్లో ఒక విధమైన మెరుపు తళుక్కున మెరిసింది. కుశల ప్రశ్నలు అయ్యాక ఆయన గదిలోకి వెళ్ళాము. చిన్న గది. ఎర్రటి కర్టెన్ తగిలించి వున్న కిటికీ ప్రక్కన చిన్న మంచం, ఒక టేబిల్, కుర్చీ. ఎదురుగా వున్న గూళ్ళల్లో ఆయన పుస్తకాలున్నాయి.

ముందు సంభాషణ నా వ్యక్తిగత పరిచయం గురించి, నా రచనల గురించి, నా 'చందమామ' పరిశోధన గురించి నడిచింది. కాసేపాగి వైజాగ్‌లో కూడా ఎవరో 'చందమామ' మీద పరిశోధన చేస్తూ ఆయ నను సంప్రదించారని చెప్పారు.

నేను ఏదైనా ప్రశ్న అడిగితే ఒక్క క్షణం ఆలోచిస్తారు. అంతలో ఒక చిటికేసి ఇక చెప్పుకుంటూ పోతారు. అందులో పదాలు, వాక్యాలు, సంఘటనలు, కథలు – అన్నీ కట్టకట్టుకొని కలగాపులగంగా దొర్లుతూ వెళ్తుంటాయి – ఒక ప్రవాహం లాగా... అందులోంచి మనకు కావలసింది ఏరుకోవాలి.

అంతలో ఝాన్సీగారు వేడిగా టీ తెసుకోచ్చారు. పెద్దావిడ చాలా శ్రమ తీసుకుంది. నేను టీ తాగుతున్నంతసేపు వుండి సుబ్రహ్మణ్యం గారు 'చందమామ' నుండి వచ్చేసిన తరువాత ఆయన దైనందిన

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

... దాసరి వెంకటరమణ ...

# అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.....



సంక్రాంతి పండక్కు కూతురూ అల్లుడూ వస్తున్నారని ఇల్లలికి ముగ్గులేసి అలసి సొలసిన ఈగమ్మకు ఓ ఆలోచన వచ్చింది. పెళ్ళయిన నాలుగు నెలలకే మూడు నెలల కడుపు తెచ్చుకున్న కూతురుకు శ్రీమంతం కూడా చేసేస్తే ఓ పనయిపోతుందిగదా అనుకొని జయ్యినే లేచి బయ్యిన అజామాబాద్ సచ్చిరితా ప్రెస్ యజమాని ప్రెస్ ఆఫీసు గదిలో టేబుల్ మీద వాలింది!

ముఖంలో ఉన్న సీరియస్‌నెస్ మాటల్లో కన్పించనీయకుండా, మిమ్మల్నెక్కడో చూసి నట్టుందన్నట్టుగా చూసి "చెప్పండమ్మా!" అన్నాడాయన.

"పిల్లదాని శ్రీమంతం చేయాలని తలపెట్టుకొన్నాను. శుభకార్యం అన్నాక నలుగురిని పిలవాలి కదా! ఎన్ని యస్.యమ్.యస్‌లు ఎన్ని సెల్ కాల్స్ చేసినా ఆహ్వాన పత్రిక అంటూ ఒకటి అచ్చు గుద్దించాలిగా! ఇదిగో యీ మ్యాటర్ చూడండి" అంటూ అర తావుసైజు కాగితం ఆయన ముందు పెట్టింది.

ఆయన ఆ మ్యాటర్ కింద నుంచీ పైకీ, పైనుంచి కిందకీ చూస్తుంటే –

"చూడండయ్యా! ఏమైనా తప్పొప్పులుంటే మీరు సరిచేసి ప్రింట్ చేయించండి" అని ఈగమ్మ అన్నదో లేదో –

ఆయన ముక్కు మీద దోమ కుట్టినట్టయి, "అమ్మమ్మా! మేమలా చేయకూడదు! చేయం కూడా!" అన్నాడాయన.

ఈగమ్మ కళ్ళు పెద్దవి చేసుకొని, "మేమెట్లా ఇస్తే అట్లాగే గుద్దేస్తారా ఏమిటి?" – ఆశ్చర్యంగా అడిగింది.

అంతలోనే ఆయన సద్దుకొని, "అట్లా అంటే అట్లా అని కాదు గాని, అలాంటివేవైనా మాకంట బడితే మీ దృష్టికి తీసుకువస్తాం! మీ అనుమతితోనే ఆ మార్పులు చేర్పులేవో చేసేస్తాం!" అన్నాడా ప్రెస్సాయన.

"సరే! ఆ పనేదో చేసేయండి!" అని ఈగమ్మ టేబుల్ మీది నుంచి లేచి కుర్చీలో కూర్చుంది.

"అంతా బాగానే వుంది! కింద ఆహ్వానించేవాళ్ళ పేరుండాలిగా! ఎవరి పేరు వేయమంటారు?" – ఈగమ్మ కళ్ళల్లోకి చూస్తూ అడిగారాయన.

"ఎవరిపేరో ఎందుకండి! నా కూతురు సీమంతం చేస్తున్నది నేను! నా పేరే వేయండి!" చిరుకోపాన్ని తెచ్చుకొని కాళ్ళతో ముక్కు రుద్దుకొంటూ అన్నది ఈగమ్మ.

"ఆహా! అలా అని కాదు! మీ శ్రీవారి పేరు వేయమంటారేమో ననీ?" ఆయనగారు నీళ్ళు నమిలారు.

"దీన్నే మా భాషలో మేలిఛవిజం అంటారు!"

ఈసారి నిజంగానే కోపం వచ్చింది ఈగమ్మకు.

"నా పేరూ? నా – పే – రూ – ఊఁ – నా – పే – రూ – నా మతి మండా! ఇల్లలుకుతూ పేరు మర్చిపోయాను!" దిగులు దిగులుగా అన్నది ఈగమ్మ.

తెరిచిన నోరు తెరిచినట్టే ఉంచి, "ఏం చేద్దాం ఇప్పుడు!" అన్నాడాయన.

"పిల్లదాని పెళ్ళి శుభలేఖ కూడా ఇక్కడే వేయించాం! బాబ్బాబు! కొంచెం వెతికించండి! అందులో నా పేరుంటుంది కదా?" ప్రాధేయ పడింది, నిక్కూ టెక్కూ తగ్గించుకుని.

ప్రెస్ యజమానికి యీసారి నిజంగానే జాలి వేసింది. అర గంటలో వెతికించి పాత శుభలేఖ తెప్పించిచూసి, "అయ్యో! ఇందులో శ్రీమతి మరియు శ్రీ అని మీవారి పేరుంది. మీ పేరు లేదుగా? ఎట్లా?" అన్నాడు.

"అందుకే ముదనష్టపోడు! మురుక్కాలవలో పడి చచ్చాడు!" –

(మిగతా భాగం పత్రికలో చదవండి)

వాసిరెడ్డి నారాయణరావు

# గిన్నిస్ రికార్డు కర్హమైన

# దాసరి సుబ్రహ్మణ్యం జీవనసరళి

కె. రాజశేఖర రాజు



**'చందమామ'**లో సీరియల్స్ ద్వారా అయిదు దశాబ్దాలపాటు లక్షలాది పాఠకులను ఉర్రూతలూగిస్తూ వచ్చిన మాన్యులు దాసరి సుబ్రహ్మణ్యం గారి వ్యక్తిగత జీవితం కూడా అతి సాధారణ స్థితిలో, దాదాపు అజ్ఞాతంగా, ఎటువంటి పటాటోపాలు లేకుండా కొనసాగింది. 1952 నుండి 2006 వరకు 54 ఏళ్లపాటు అనితరసాధ్యమైన విధంగా 'చందమామ'లో పనిచేసిన దాసరిగారు చివరకు వ్యక్తిగత జీవితాన్ని కూడా సుదీర్ఘకాలంపాటు ఒకే అద్దె ఇంటిలో గడపడం చారిత్రక విశేషం! ఇలా వృత్తి జీవితాన్ని, వ్యక్తిగత జీవితాన్ని ఒకే స్థలంలో అయిదు దశాబ్దాలపైబడి కొనసాగించడం బహుశా ప్రపంచంలో ఎవరికీ సాధ్యమయ్యే పని కాకపోవచ్చు. వృత్తి జీవితంలో 'చందమామ' చిత్రమాంత్రికుడు శంకర్‌గారు మాత్రమే ఇందుకు సంబంధించినంత వరకు మినహాయింపుగా ఉంటారు. ఈయన కూడా 1952 చివరి నుంచి ఈనాటి వరకు – అంటే దాదాపు 58 ఏళ్లపాటు 'చందమామ'లోనే పనిచేస్తున్నారు. కాని నివాసం విషయంలో చాలా స్థలాలు మారారు.

'చందమామ'లో 1952 నుంచి 1980 దాకా నిరవధికంగా జగత్ప్రసిద్ధమైన పన్నెండు సీరియల్స్ సర్క్యులేషన్‌ని అమాంతంగా పెంచిన ఘనత దాసరిగారి సొంతం. అయితే ఆయన రాసిన జానపద ధారావాహికల మంత్రజగత్తులో ఉర్రూతలూగిన లక్షలాదిమంది పాఠకులలో నూటికి తొంభైతొమ్మిది మందికి, చివరకు చందమామ రచయితలకు కూడా, సీరియల్స్ రాసినదెవరో ఇటీవలి వరకు తెలియదంటే నమ్మశక్యం కాదు. 'చందమామ' పత్రిక తన ఉద్యోగుల వ్యక్తిగత, వృత్తిగత జీవితంపై విధించిన అలిఖిత అజ్ఞాతవాసం అంత పటిష్టంగా కొనసాగింది మరి!

ఆయన అనారోగ్యంతో 2006లో విజయవాడలో బంధువుల ఇంటికి వెళ్లినప్పటికీ, 2009 వరకు పాఠకులు ఆయన పేరుతోటే ఉత్తరాలు, రచనలు పంపుతూ వచ్చిన ఉదంతమే ఇందుకు తిరుగులేని సాక్ష్యం. చివరకు తన వ్యక్తిగత జీవితంలో కూడా ఆయన అయిదు దశాబ్దాలకు పైగా ఒకే ఇంటిలో నివసించిన విషయం ఇటీవల వరకు ఎవరికీ తెలీదు. గత 54 ఏళ్లుగా ఎలాంటి మరమ్మతులు లేని స్థితిలో, చెన్నయ్ మహానగరంలో, 'భూతాల నిలయం' వంటి పురాతన భవనంలోని ఒక ఇరుకైన గదిలో ఆయన జీవించారు. 'భూతాల నిలయం' అనే పదం ఇక్కడ ప్రతీకగా వాడవచ్చు కాని, ఆ భవంతిలో ఈనాటికీ దాసరిగారితో దశాబ్దాల అనుబంధాన్ని పెంచుకుంటూ వచ్చిన సాధారణ మనుషులే జీవిస్తున్నారు.

చెన్నయ్‌లోని వడపళనిలో పాత చందమామ భవంతికి కూతవేటు దూరంలోని సుప్రసిద్ధమైన మురుగన్ కోయిల్ స్ట్రీట్‌లో కిందా పైనా 12 గదులు ఉన్న ఒక పాడుబడిన అపార్ట్‌మెంట్‌లో 7వ నంబర్ గదిలో దాసరిగారు దశాబ్దాలుగా అద్దెకు ఉంటూ వచ్చారు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*